ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
సోమవారం | 08 జూలై 2024 | పేజీలు : 04

## సైబర్ నేరాల నిర్మూలనకు 1930కి కాల్ చేయండి: సిఐ



**ప్రజాపక్షం/ కమలాపూర్:** సైబర్ నేరగాళ్ళు ఫోన్ చేసి సిబిఐ నుంచి మాట్లాడుతున్నామని చెప్పి మీ బ్యాంక్ ఖాతా నుండి అధిక మొత్తంలో మనీ ల్యాండింగ్ కి పాల్పడుతున్నారని, అలాంటి నేరగాళ్ళను అరికట్టాలంటే బాధితులు వెంటనే 1930 కి కాల్ చేయాలని కమలాపూర్ సిఐ హరికృష్ణ తెలిపారు. అంతేకాకుండా మేము మిమ్మల్ని అరెస్టు చేయడానికి వస్తున్నామని, మీతో వీడియో కాల్ చేసి అందులో పోలీస్ యూనిఫాం తో ఉండి మిమ్మల్నీ ఈ విషయం ఎవరికి చెప్పవద్దని, ఒకవేళ చెప్తే మీకు మూడు సంవత్సరాలు జైలు శిక్ష ఉంటుందని బెదిరిస్తూ మీ దగ్గర ఉన్న డబ్బులని బ్యాంకులో జమ చేయించి వారు చెప్పిన బ్యాంక్ అకౌంట్ కి పంపించాలని బెదిరిస్తున్నారని, కావున ఈ కాల్స్‌ని నమ్మి మోసపోకండని, ఎలాంటి అనుమానం వచ్చిన వెంటనే 1930 కి కాల్ చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# అడవులను జల్లడ పడుతున్న పోలీసులు

మావోయిస్టులకు ఆశ్రయం కల్పించవద్దు
మావోయిస్ట్స్ ప్రభావిత ప్రాంతాలు గుత్తికొయా గుంపులపై
నిఘా వ్యవస్థ బలోపేతం
ఆదివాసీ గూడెంలవైపు కదిలిన పోలీస్ యంత్రాంగం
అవగాహనా కలిగించే దిశగా చర్యలు
మావోయిస్టుల సమాచారం అందించిన వారికి నగదు
బహుమతి అందిస్తాం
సిఐ అనుముల శ్రీనివాస్

ప్రజాపక్షం/ఏటూరు నాగారం
అడవులను జల్లడ పడుతున్న పోలీసులు మావోయిస్టులకు ఆశ్రయం కల్పించవద్దు, మావోయిస్ట్స్ ప్రభావిత ప్రాంతాలు గుత్తికొయా గుంపులపై నిఘా వ్యవస్థ బలోపేతం చేస్తు, ఆదివాసీ గూడెంలవైపు కదిలిన పోలీస్ యంత్రాంగం అవగాహనా కలిగించే దిశగా చర్యలు తీసుకుంటూ మావోయిస్టుల సమాచారం అందించిన వారికి నగదు బహుమతి అందిస్తాం అంటూ జోరుగా ప్రచారం చేస్తున్నారు. గుత్తి కోయా గూడాలను జిల్లా ఎస్పి ఆదేశాలతో ఏటూరు నాగారం సిఐ అనుముల శ్రీనివాస్ ఆదివారం తమ సిబ్బందితో కలిసి రాయి బంధం గుత్తి కోయా గుంపులను సందర్శించారు. ఆదివాసీ ప్రజలు ఏజెన్సీ ప్రాంతాలలో దట్టమైన అడవులో నివసిస్తున్నందున వారికి విద్య వైద్యం విద్యుత్ వంటి కనీస సౌకర్యాలు అందించాలనే లక్ష్యంగా జిల్లా ఎస్పీ ములుగు ఓఎస్‌డి ఏటూరు నాగారం ఏఎస్పీ ద్రుష్టి సారించారు. జిల్లా పోలీస్ అధికారులకు ఆదేశానూ సారమూ గుత్తి కోయగూడాలను సందర్శించి ప్రభుత్వం ద్వారా అందే సత్ర్పయోజనాలను వారికీ తెలియజేస్తూ పిల్లలను చదివించే దిశగా వారిని ప్రోత్సహించాలని ప్రస్తుత వర్షాకాలంలో విష జ్వరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించాలని గర్భిణీ స్త్రీల యొక్క జాబితాను సేకరిస్తూ అనుకోని విధంగా వరదలు సంభవిస్తే ముందస్తు చర్యల్లో భాగంగా వారిని దావకానాలకు తరలించే విధంగా



సిద్ధంగా ఉండాలని సీఐ అనుముల శ్రీనివాస్ తెలియజేశారు. మంగపేట, కన్నాయి గూడెం, ఏటూరు నాగారం పరిధిలోగల చింతలపాడు దొడ్ల కొత్తూరు చింతలమూరి కొండాయి పూల కొమ్మ గుత్తి కోయ గుంపులను సందర్శించడం, జరిగింది అన్నారు. రాయి బంధం గోతి కోయ గూడాలను మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలను స్థానిక సిఐ అనుముల శ్రీనివాస్ సందర్శించి వారికి అవగాహన కల్పించారు. మావోయిస్ట్స్ ల ఆచూకీ తెలిపిన వారికీ నగదు బహుమతి అందిస్తామంటూ తెలిపారు. ఆదివాసి ప్రజలు ఎవరూ కూడా అసాంఘిక శక్తులకు ఆశ్రయం కల్పించవద్దని కొత్త వ్యక్తులు తమ గూడాలలో సంచరిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచబడతాయి. అంతే కాకా వారికీ పెద్ద మొత్తంలో నగదు బహుమతి అందచేస్తామని తెలియచేసారు. కార్యక్రమంలో ఎస్సై తాజుద్దీన్, సివిల్ సిఆర్‌పిఎఫ్ పోలీసులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కడియం,ఎంపీ కావ్యను
## కలిసిన కాంగ్రెస్ నాయకులు



**ప్రజాపక్షం/పాలకుర్తి:** తెలంగాణ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని, వరంగల్ ఎంపీ కడియం కావ్యని పాలకుర్తి మండలానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం హన్మకొండలోని వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే కడియం, ఎంపీ కావ్యని కలిసిన వారిలో డాక్టర్ జీవై సోమయ్య, మాజీ సర్పంచ్ బుర్క కుమారస్వామి, గాయాల సాలయ్య, ఎడవెల్లి సుభాష్, పసులాది యాకస్వామి, పసులాది ఐలయ్య, గాదెపాక సోమయ్య, గాదెపాక యాకయ్య, పసులాది ఎల్లయ్య, తదితరులున్నారు.

## ల్యాబర్తి గ్రామంలో మళ్లీ మొదలైన ఇసుక దందా

**ప్రజాపక్షం/వర్ధన్నపేట:** వర్ధన్నపేట, ల్యాబార్తి, కొత్త పెల్లి గ్రమలోని వాగు పరిసర ప్రాంతాల్లో వున్నా ప్రభుత్వ భూములను అక్రమార్కులు లీజుకు తీసుకోని ప్రభుత్వ లిమిట్స్ దాటి దందా కొనసాగిస్తున్న వైనం చోటు చేసుకొంటుంది. వర్ధన్నపేట మండలం ల్యాబర్తి గ్రామంలో యధావిధిగా మళ్లీ ఇసుక తవ్వకాల జోరు మొదలైంది. తవ్వక నిర్వాహకులదే ఇష్టంగా మారింది. స్థానిక అధికారులకు ముడుపులు ముడితే చాలు..!ఆ చుట్టుపక్కలకు వెళ్లే పరిస్థితి ఉండదు. ల్యాబర్తి గ్రామంలో మొత్తంగా నలుగురు వ్యక్తులు ఒకరి తర్వాత మరొకరు తవ్వకాలు చేస్తూ ఒప్పందం ప్రకారం వ్యవసాయ భూములను తవ్వుతూ, ఇసుక మాఫియాను కొనసాగిస్తున్నారు. ఎప్పటికప్పుడు సమాచారం తెలిసి, విలేకరులు, స్థానికులు, ఆండ్రాయిడ్ మొబైల్ వాడే ప్రతి ఒక్కరు సోషల్ మీడియా ద్వారా ఇట్టి సమాచారాన్ని పలుమార్లు ప్రచారం చేశారు. అయినప్పటికీ అధికారుల్లో కానీ, తవ్వకాసురుల్లో కానీ ఎలాంటి మార్పు లేకపోవడం విశేషం. నిరంతరం అలుపెరుగని రీతిలో కొనసాగుతున్న ఇసుక మాఫియా అడ్డుకోవాలంటే గత యుగంలో మాదిరిగా మరో దేవుడు పట్టాల్సిందే. అన్న చందంగా వర్ధన్నపేట ఇసుక మాఫియా తయారైందని చెప్పవచ్చు. ప్రస్తుతం ల్యాబర్తి గ్రామంలో ఒక్క రోజుకు 100 ట్రాక్టర్లు లోడ్ చేసి అక్రమార్కులు అధిక సొమ్ము చేసుకుంటున్నారు. ఇప్పటికైనా ఇలాంటి సోషల్ మీడియా ప్రచారానికి స్పందించి అధికారులు సంఘటన స్థలానికి చేరుకునే లోపు జెసిబి మిషనరీతో పాటు ఒక్క ట్రాక్టర్ కూడా అక్కడ కనిపించే ప్రసక్తే లేదు. ఎందుకంటే అడ్డుకోవలసిన అధికారుల్లోనే కొంతమంది అధికారులు వారికి నమ్మకస్తులుగా పనిచేస్తున్న సత్యాన్ని ముందస్తుగా గ్రహించాలి. సంఘటన స్థలానికి చేరుకున్న అధికారులకు ఎవరు దొరకక పోయినాప్పటికీ, సమగ్ర విచారణ చేపట్టినా సరే.. అక్రమార్కులను అరెస్టు చేసి కేసులు మోపి పోలీస్ స్టేషన్లో కస్టడీలో ఉంచాలని స్థానికులు కోరుతున్నారు. అలా చేసినప్పుడు మాత్రమే అధికార యంత్రాంగం ఎలాంటి ఆమ్యామ్యాలకు పాల్పడడం లేదని నమ్మకం కలుగుతుందన్న వాదన బహిర్గతమౌతుంది.



# వాగ్దేవి గ్రూపు విద్యార్థులకు ఉద్యోగాలు



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, వాగ్దేవి ఇంజినీరింగ్ కళాశాల రెండూ విద్య, ప్లేస్‌మెంటులో నైపుణ్యం కోసం ప్రయత్నిస్తూనే ఉన్నాయి. తెలంగాణ ప్రాంతంలో తదుపరి తరం నిపుణులను రూపొందిస్తున్నాయి. తమ కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, డేటా సైన్సెస్ బ్రాంచ్‌లకు చెందిన ఐదుగురు ప్రతిభావంతులైన విద్యార్థులు ఫ్యాక్ట్ సెట్ రీసెర్చ్ సిస్టమ్స్ ఇంక్, నార్వాక్, యూఎస్ఏ ప్రధాన కార్యాలయాన్ని కలిగి ఉన్న ప్రముఖ గ్లోబల్ అమెరికల్ ఫైనాన్షియల్ డేటా, సాఫ్ట్‌వేర్ కంపనీతో ప్రతిష్టాత్మకంగైన ప్లేస్‌మెంట్లను పొందారని రెండు ఇంజినీరింగ్ కళాశాలల ప్రిన్సిపాల్స్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ విద్యార్థులకు సంవత్సరానికి రూ. 10 లక్షల కంటే ఎక్కువ జీతం ప్యాకేజీ అందించబడింది. ఇది వారి కృషి, వాగ్దేవి కళాశాల అధ్యాపకుల నిబద్ధతకు నిదర్శనమన్నారు. ప్రధానోపాధ్యాయులు డాక్టర్ ప్రకాష్, డాక్టర్ ప్రసాద్ రావు విద్యార్థులను సన్మానించి అభినందించారు. మా విద్యార్థులు సాధించిన విజయాలను చూసి గర్విస్తున్నామన్నారు. ఈ ప్లేస్‌మెంటు నిరంతర పరిశ్రమల అనుసంధానం, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, సంబంధిత విద్య, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలపై శిక్షణ అందించడంలో మా కళాశాల అంకితభావానికి ప్రతిబింభం అన్నారు. డైరెక్టర్ డాక్టర్ సీహెచ్ వాణి మాట్లాడుతూ.. మా అధ్యాపకుల అవిశ్రాంత కృషి, మా సంస్థ అత్యాధునిక మౌళిక సదుపాయాల ఫలితంగా మా విద్యార్థులు విజయం సాధించారని, మా విద్యార్థులు వారి వృత్తిపరమైన ప్రయత్నాల్లో రాణిస్తారని మేము విశ్వసిస్తున్నామన్నారు. ఫ్యాక్ట్ సెట్ ఎంపిక చేసిన విద్యార్థులు, ప్రాంగణ నియామకాల అధికారి బర్కత్ బృందాన్ని కళాశాల డీన్లు, హెచ్‌ఓడీలు అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ తిరుపతిరావు, డీన్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ శశిధర్, అసోసియేట్ డీన్ డాక్టర్ రాజు చింతకింది పాల్గొన్నారు.

## కేయులో అక్రమ నియామకాలను రద్దు చేయాలి

**ప్రజాపక్షం/హన్మకొండ ప్రతినిధి :** కాకతీయ యూనివర్సిటీలో అక్రమంగా నియమితులైన డాక్టర్ సుదర్శన్, డాక్టర్ రమల ఈసీ నియామకాన్ని రద్దు చేయాలని కేయూ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ నాయిని వినత డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రిని అక్రమంగా నియమితులైన డాక్టర్ సుదర్శన్, డక్టర్ రమల నియామకాలను రద్దు చేయాలని కోరుతూ వినతి పత్రం అధికారులకు ఆదివారం వినతి పత్రం అందించారు. డాక్టర్ సుదర్శన్, డాక్టర్ రమలు కేయూ ఈసీ అప్రూవల్ కాకుండానే అసిస్టెంట్ ప్రొఫెసర్‌లుగా నియమితులయ్యారని, వారిని అప్రూవ్ చేసిన 87వ ఈసీ సమావేశం చెల్లదని సుప్రీంకోర్టు చెప్పిందని, అలాంటి వారిని తిరిగి ఈసీ సభ్యులుగా నియమించడం చెల్లనేరదని గుర్తు చేశారు. వారి నియామకం చెల్లదని 130వ ఈసీ సమావేశం తిరస్కరించిందని, అలంటిది చట్ట విరుద్ధంగా ఉద్యోగులుగా కొనసగుతున్న వారిని ఎలా ఈసీ సభ్యులుగా నియమిస్తారని డాక్టర్ నాయిని వినత ప్రశ్నించారు. 2010లో 37 అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగాలు నియామకం జసిగితే, వాటిలో అక్రమాలు జరిగాయని కొందరు కోర్టుకు వెళ్లగా కూర్టు పూర్తి కోరం ఉన్న ఈసీలో నిర్ణయం తీసుకోవాలని సూచించిందని గుర్తు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కూడా ఫిర్యాదు చజేయడం జరిగిందని, అప్పటి వీసీ కూడా వారిని అక్రమంగా కొనసాగించాడని, పల్లా రాజేశ్వర్ రెడ్డి సహకారంతో వీసీ కూడ అక్రమాలకు వంతపాడారని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా సరైన నిర్ణయం చేపడుతారని అంతా భావించగా వారిని టర్మినేట్ చేయక పోగా కేయూ ఈసీ సభ్యులుగా నియమించడం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి, ఉన్నతధికారులు వీరి నియామకాలపై సమగ్ర విచారణ జరిపి కాకతీయ యూనివర్సిటీలో అక్రమంగా నియమితులైన డాక్టర్ సుదర్శన్, డాక్టర్ రమల ఈసీ నియామకాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శ

**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామంలో దండ్రి మల్లేశం అనారోగ్య కారణం చేత మృతిచెందాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బండి రజనీకుమార్ మాల మహానాడు నాయకులు ఆదివారం దండ్రి మల్లేశం మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో దావ రవి, సాధు కుమారస్వామి, కాంగ్రెస్ పార్టీ మహిళా మండల ఉపాధ్యక్షురాలు బత్తుల స్వామి, కేయూ విద్యార్థి విభాగం ఇన్‌ఛార్జి బట్టి రాజేందర్, సాంబయ్య, శ్రీనివాస్‌పాల్గొన్నారు.

## శ్రీనివాస్ ఎస్ఐ మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలి



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట ఎస్సై శ్రీనివాస్ మృతికి కారణమైన సీఐ జితేందర్ రెడ్డి, ఇతర పోలీస్ సిబ్బంది ని వెంటనే చర్యలు తీసుకొని సర్వీస్ నుంచి తొలగించాలని సేవాలాల్ విద్యార్థి సేన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుగులోత్ సంతోష్ నాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం ఈ విషయంపై ప్రకటన విడుదల చేశారు. సిఐ జితేందర్ రెడ్డి, ఇతర పోలీసు వారి మానసిక ఒత్తిడి కారణంగానే ఎస్సై శ్రీనివాస్ ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తుందని దీనిపై ఉన్నత అధికారులు తక్షణమే స్పందించి మృతికి కారణమైన వారిని ఎంతటి వారైనా వారిని కఠినంగా శిక్షించాలని తక్షణమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ కమిషన్ను నియమించి ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. దళిత అధికారులపై వివక్షతను ఇంకా కొనసాగిస్తున్నారని దీనిపై ప్రభుత్వం స్పందించి దళిత అధికారులు అందరికీ రక్షణ కల్పించే విధంగా వారి ఆత్మగౌరవం పెంపొందే విధంగా చట్టాల్లో మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని గుగులోత్ సంతోష్ నాయక్ పేర్కొన్నారు. శ్రీనివాస్ ప్రతిపట్ల విచారణ వ్యక్తం చేస్తూ వారి కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్లు గుగులోత్ సంతోష్ నాయక్ తెలిపారు.

## ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/కొల్చారం:** ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దండోర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు కొల్చారం మండలం సంగాయిపేట గ్రామంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆదివారం, ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన దండోరా ఉద్యమ సీనియర్ నాయకులు ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పుర్ర ప్రభాకర్ మాదిగ హాజరై, జెండా ఆవిష్కరణ చేసి కేక్ కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ, 1994 జూలై 7న కుల ఉద్యమంగా ప్రారంభమైన దండోరా ఉద్యమం నేడు ఎన్నో ఉద్యమాలకు బాసటగా నిలిచింది. మాదిగ జాతి అస్తిత్వం ఆత్మగౌరవం కోసం పురుడు పోసుకున్న దండోరా ఉద్యమం, ఏబిసిడి వర్గీకరణ జరగాలన్న ఏకైక డిమాండ్ లో ప్రారంభమైన అటువంటి ఉద్యమం ఆ పరిధి దాటి రాష్ట్ర రాజకీయాలను ప్రభావితం చేయగల స్థితికి చేరుకుంది. 30 ఏళ్లుగా చాలా రకాల పోరాటాలు జరిగాయి కానీ ఇప్పటివరకు అసెంబ్లీ సంభింప, ఏ కుల సంఘం ఏ ప్రజా సంఘం చేయలేదు, కానీ ఎమ్మార్పీఎస్ అసెంబ్లీని ముట్టడించి, ఎమ్మార్పీఎస్ జెండాలు అసెంబ్లీపై ఎగరవేసినం, ఎమ్మార్పీఎస్ (మాదిగ దండోరా) ఉద్యమం చేస్తుంది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎర్రోళ్ల సంజీవయ్య మాదిగ, జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు బాయిగడ్డ రమేష్, ఎంఎస్ఎఫ్ మెదక్ జిల్లా అధ్యక్షులు పుర్ర మహేష్ మాదిగ, జాన్, బంగారిగల్ల శ్రీకాంత్ పుర్ర యాదగిరి పాల్గొన్నారు.

## ఎంఆర్‌పిఎస్ పోరాటాలే బడుగు బలహీనవర్గాలకు ఆత్మగౌరవం



**ప్రజాపక్షం/వేలేరు :** ఎంఆర్‌పిఎస్ గత30 సంవత్సరాల సుధీర్గపోరాటాలతోనే బడుగు బలహీన వర్గాల ప్రజలు ఆత్మగౌరవంతో జీవిస్తున్నారని హనుమకొండ జిల్లా ప్రధానకార్యదర్శి బొడ్డు శాంతిసాగర్ అన్నారు, ఆదివారం వేలేరు మండలకేంద్రంలోని అమరవీరుల స్థూపం సమీపంలో ఎంఎస్‌పి మండలఅధ్యక్షుడు కనుకం రాజయ్య ఆద్వర్యంలో జరిగిన ఎంఆర్‌పిఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవవేడుకల సంధర్భంగా ముఖ్య అథిధిగా హజరై ఎంఎఆర్‌పిఎస్, ఎంఎస్‌పి జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎంఎఆర్‌పిఎస్ వ్యవస్థాకుడు మంద క్రిష్ణ మాదిగ జన్మదిన వేడుకలను కూడా ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండలఅధికార ప్రథినిధి రామంచ యేసు, అక్కల శంకర్, సారయ్య, మల్లయ్య, జిల్లెల్ల ప్రకాష్, జోగు శంకర్, కోడూరి కరుణాకర్, గొర్రె నవీన్, సింగారపు రాజు, మేకల చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కామల్ల ఐలన్న జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు, వ్యవస్థాపకులు కామల్ల ఐలన్న జన్మదిన వేడుకలను భవన నిర్మాణ కార్మికులు ఘనంగా నిర్వహించారు. అనంతరం భవన నిర్మాణ కార్మికులు మాట్లాడుతూ భవన నిర్మాణ రంగాల కార్మికుల కోసం ఐలన్న ఎంతో కృషి చేస్తున్నాడని, ఆయన అడుగు జాడల్లో నడుచుకుంటూ కార్మికుల ఐక్యత కోసం మేమందరం కృషి చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ రంగాల కార్మికులు, కుంటి భీమయ్య, జాగిల్లపురం రమేష్, గట్టగల్ల బిక్షపతి, మేడ తిరుమలయ్య, మేడ నర్సయ్య, మహేందర్, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

## చెక్కుల పంపిణీకి ఎమ్మెల్యే రేవూరి రాక

**ప్రజాపక్షం/గీసుకొండ:** మండలంలోని కోనాయిమాకుల రైతు వేదిక వద్ద సోమవారం ఉదయం కల్యాణలక్ష్మి , షాది ముబాకర్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమానికి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి హాజరై పంపిణీ చేయనున్నట్లు తహసీల్దారు రియాజుద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు. లబ్ధిదారులు వచ్చి చెక్కులు తీసుకోవాల్సిందిగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి భీమగాని సౌజన్య, కాంగ్రెస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి చాడ కొమురారెడ్డి, మండలాధ్యక్షుడు తుమ్మనపల్లి శ్రీనివాస్, జిల్లా నాయకులు వీరగోని రాజ్‌కుమార్ తెలిపారు.

## భూసమస్యను కోర్టులో చూసుకుంటాంరా ఎంపిపి



**ప్రజాపక్షం/వేలేరు :** వారసత్వంగా వచ్చిన 38 గుంటల భూమిని గౌరవంగా పట్టాచేసుకుని నాస్థలం చుట్టూ ఇనుప కంచెను నాటుకుంటున్నానని గాదె రాజిరెడ్డి తండ్రి అనంతరెడ్డి అన్నారు ఆదివారం హనుమకొండ జిల్లా వేలేరు మండలంలోని గుండ్లసాగర్ గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారుమాట్లాడుతూ వేలేరు మండలానికి చెందిన ఒక మాజీ ఎంపిపి నాభూమిపై కక్ష కట్టి ఆజమాయిషీ చెలాయిస్తూ నన్నుఇబ్బందులకు గురిచేస్తున్నాడు ఆవేధన చెందాడు వేలేరు మండల ఒకమాజీ ఎంపిపి.. నాభూమిని నేను కోర్టులో చూసుకుంటాను అనవసరంగా నాజోలికి రాకుండా ఉండు నీకు ఏమైనా భూమికి సంబందించిన ద్రువపత్రాలు ఉంటే ఇరువురము కోర్టులో చూసుకుందాము లేక మన గ్రామంలోని రచ్చబండ వద్ద పెద్దమనుషుల సమక్షంలో చూసుకుందాంరా అంటూ సవాలువిసిరారు.

## వర్గీకరణతో 59 కులాలకు మేలు



**ప్రజాపక్షం/మహాదేవపూర్:** ఏబీసీడి వర్గీకరణతో 59 కులాలకు మేలు జరుగుతుందని ఎంఎస్‌పి మండల ఇంచార్జి తూటిచెర్ల దుర్గయ్య అన్నారు.ఆదివారం మండలంలోని సూరారం గ్రామంలోని ప్రధాన కూడలిలో జెండా ఎగురవేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పిఎస్ మాదిగ దండోరా ఎర్పడి 30 సంవత్సరాలు గడుస్తున్నందున అణగారిన వర్గాల ఆశాజ్యోతి మాదిగల ముద్దు బిడ్డ మందకృష్ణ మాదిగ ఆదేశా మేరకు కేక్ కట్ చేసి పంపిణీ చేసారు.ఎన్ని అడ్డంకులు దురైనా వర్గీకరణ సాధించి తీరుతామని అన్నారు.వర్గీకరణ అమలు ఐతే తెలుగు రాష్ట్రాల్లో న్న మాదిగలకు,మాదిగ ఉప కులాలకు ఉద్యోగాలు,విద్య,రాజకియాలతో పాటు ఆర్థికంగా మేలు జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు మడక ప్రతాప్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షుడు కొయ్యల మల్లయ్య,పుల్యాల దుర్గయ్య,జిల్లేల సమ్మయ్య,కొయ్యల శ్రీనివాస్,తూడిచెర్లసుమన్,మహేష్,చెన్నూరి సారయ్యతదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తిలో ఎంఆర్‌పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/పాలకుర్తి:** ఎంఆర్‌పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం మండల కేంద్రంలో ఎంఆర్‌పీఎస్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర నాయకుడు చెరిపెల్లి యాదగిరి స్వామి మాట్లాడుతూ మాదిగ రిజర్వేషన్ల కోసం మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో గత 30 సంవత్సరాలుగా పోరాటం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎంఆర్‌పీఎస్ ఎబీసీడీ వర్గీకరణ చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు జలగం నరేష్, దండు రామచంద్రు, అశోక్, నాగరాజు, సాయిలు, అరుణ,కళమ్మ, సాయమ్మ, పాల్గొన్నారు.

# ఒకే చెట్టుకు రెండు రంగుల మందార పువ్వులు



**ప్రజాపక్షం/నెక్కొండః** సృష్టిలో ఒక్కొక్క మారు విచిత్రమైన సంఘటనలు చోటు చేసుకుంటాయి. అందులో భాగంగా వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పనికర గ్రాంలో ఆదివారం విచిత్రన సంఘటన చోటు చేసుకుంది. దేసు లక్ష్మణ్ ఇంట్లో మందార చెట్టుకు ఎరుపురంగు, గోధుమరంగుతో రెండు పూలే ఒకే కొమ్మకు పూయడంతో గ్రామస్తులు వింతగా చెట్టును చూశారు. విచిత్రం ఏమిటంటే ఆ చెట్టు నిత్యం గోధుమ రంగు పూలే పూస్తుంది. ఆదివారం ఎర్రని మందార పువ్వు పూయడంతో ఇఇ దేనికి సంకేతమో అర్థం కాక కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఒకింత ఆందోళనలో ఉన్నారు. మందార చెట్టు పరిసరాలలో వేరే రంగుతో ఉన్న మందార చెట్టు కూడా లేదు. ఈ విచిత్ర సంఘటన వీరబ్రహ్మేంద్రస్వామి కాలజ్ఞానంలో చెప్పినట్లుగా కలియుగంలో కొన్ని వింతలు సంభవించనున్నాయని తెలిపారని అందులో ఇది కూడా ఒకటిగా ప్రజలు భావిస్తున్నారు.

# మూలాలు మరువకుండా సమాజాభివృద్ధికి కృషి చేయాలి



**ప్రజాపక్షం/నర్సంపేట:** మూలాలు మరువకుండా సమాజాభివృద్ధికి కృషి చేయాలని గ్రంథాలయ ఉద్యమకర్త కాసుల రవి కుమార్ అన్నారు. నర్సంపేట పట్టణంలోని బిసి బాలుర వసతి గృహంలో జాయిన్ హ్యాండ్స్ ఫౌండేషన్ గ్రంథాలయం ఆదివారం ఏర్పాటుచేయగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాయిన్ హ్యాండ్స్ ఫౌండేషన్ ద్వారా తమ పూర్వ విద్యార్థులు భవిష్యత్తులో ఎన్నో మంచి కార్యక్రమాలు ఏర్పాటుచేయాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో వివిధ ఉద్యోగాల్లో స్థిరపడ్డ జాయిన్ హ్యాండ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక సభ్యులు రంజిత్, అనిల్, శివ, సందీప్, విష్ణు, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని శవం లభ్యం



**ప్రజాపక్షం/శివ్వంపేట:** గుర్తుతెలియని శవం లభ్యమైన ఘటన శివ్వంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై మహిపాల్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని చిన్నగొట్టి ముక్ల గ్రామ శివారులోని బయానచెరువు సమీపంలో ఓ గుర్తుతెలియని మగశవం గ్రామస్థులు గమనించి పోలీసులకు తెలిపారు. మృతుడు సుమారు 35నుంచి 40 సంవత్సరాలు ఉంటాడని, అతని ఒంటిపై నలుపుజీన్స్‌ప్యాంట్, నలుపు బెల్టు ధరించి ఉన్నాడని, శవం గుర్తుపట్టని స్థితిలో ఉందని తెలిపారు. పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ గౌడ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహిపాల్‌రెడ్డి తెలిపారు.

# ఏళ్లు గడుస్తున్నా ఎర్రబస్సు ఎరుగని గ్రామాలు

**ప్రజాపక్షం/నెక్కొండః** స్వతంత్ర్యం వచ్చి అర్థశతాబ్దం పూర్తి చేసుకున్న మారుమూల ప్రాంతాలకు ఎర్రబస్సు ఎరుగక పాయే. వివరాలు ఇలా ఉన్నారు. రాష్ట్రం ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన ఏనాడు ఈ రోడ్లపైన ఎర్రబస్సు రాకపోవడం విచారకరంగా ఉంది. నెక్కొండ నుండి ప్రస్తుత మానుకోట జిల్లా గూడూరుకు కోట్ల రూపాయల వ్యయంతో ప్రభుత్వం డబుల్ రోడ్డు వేసింది. కానీ ఈ రూట్‌లో ఎర్ర బస్సు రాకపోవడం బాధాకరంగా ఉంది. 20 కిలోమీటర్ల దూరంలో గూడూరుకు పక్కా బిటి రోడ్డు ఉంది. నెక్కొండ నుండి గుండెంగ, వయా నాగారం కాట్రపల్లి కేసముద్రం నుండి మానుకోటకు ఒక బస్సు వెళుతుంది. ఈ రూట్‌లో ఉన్న గ్రామాలలోని సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పలుమార్లు మానుకోట, నర్సంపేట ఎంఎల్‌ఏల దృష్టికి తీసుకువచ్చారు. వీరితో పాటు ఆర్‌టిసి ఉన్నతాధికారులకు సైతం తెలిపారు. అయినా ప్రభుత్వం స్పందించలేదు. ఉలుకు పలుకు లేదు. మా మానుకోట నుండి గూడూరు వయా నెక్కొండ వరంగల్, భద్రాచలం వేములవాడ పుణ్యక్షేత్రాలను కలుపుకొని బస్సులు నడిపిస్తే పది నుండి 15 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. గ్రామీణ ప్రాంతాలను ప్రజలు వారి గమ్య స్థానాలకు నేరుగా బస్సు సౌకర్యం ద్వారా వెళ్తారు.ఈ గ్రామాలకు పక్కా బీటి రోడ్లు ఉన్నాయి. కానీ ఆర్‌టిసి బస్సు లేకపోవడంతో ప్రయివేట్ వాహనాల్లో నిత్యం ప్రమాదపు అంచుల్లో ప్రయాణిస్తున్న ప్రజలు ప్రస్తుత రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలోనైనా ఈ గ్రామాలకు ఎర్ర బస్సు సౌకర్యం కల్పిస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ఎస్‌సి వర్గీకరణ ఇచ్చిన మాటను ప్రధాని నిలబెట్టుకోవాలి



**ప్రజాపక్షం/ నర్సంపేట :** ఎస్‌సి వర్గీకరణపై భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని మహజన సోషలిస్టు పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, దళిత రత్న కళ్లెపెల్లి ప్రణయ్‌దీప్ అన్నారు. నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో ఆదివారం ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవన కార్యక్రమాన్ని ఆదివారం ఏర్పాటుచేయగా ముఖ్యఅతిథిగా కళ్లెపల్లి ప్రణయ్‌దీప్ మాదిగా హాజరై ఎంఆర్‌పిఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల వేళ హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్‌లో పది లక్షల మంది మాదిగలతో తలపెట్టిన మాదిగ అణగారిన వర్గాల విశ్వరూప మహాసభకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ హాజరై ఎస్‌సి వర్గీకరణ అమలుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారని, ఇటీవల మూడవ సారి ఎన్‌డిఏ ప్రభుత్వం అధికారం చేపట్టడంతో మాదిగలు తమ చిరకాల కోరిక నేరవేరబోతుందని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, మహారాష్ట్ర, కర్ణాటక దక్షిణ భారతదేశంలోని మాదిగ ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు కులకనూరు నిరంజన్, మాదాసి బాబు, వేల్పుగొండ రాజు, గుండేటి వీరేశం, శ్రీనివాచారీ, ఉప్పన్న,సాగర్, రమేష్, రవి, విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# రెండవ రోజుకు చేరిన అంగన్‌వాడీల రిలే నిరాహార దీక్షలు




**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధిః** అంగన్‌వాడీలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని, పెన్షన్ సౌకర్యం కల్పించాలని కలెక్టర్ కార్యాలయం ముందు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు రెండవ రోజు కొనసాగాయి. ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ రెండవ రోజు దీక్షలను ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం అంగన్‌వాడీల రిటైర్‌మెంట్ ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని అన్నారు. కొంత మంది ఆయాలు, టీచర్లకు ఆధార్‌కార్డు ప్రకారం వయసు తక్కువ ఉంటే 65 ఏండ్లు లోపల ఉన్నప్పటికి మీరు రిటైర్ అయ్యారు. ఇక నుండి సెంటర్‌కు రావద్దని చెప్పన్నారని వయసు నిర్ధారణ కోసం బోన్ పరీక్షలు చేపిస్తామని అంటున్నారు. ఇది సరైనది కాదని అన్నారు. ఇప్పటికైనా మంత్రి స్పందించి అంగన్‌వాడీలకు న్యాయం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు ఆదిలక్ష్మి, మానస, రాధిక, సన, లక్ష్మి, రాజమ్మ, అనిత, కవిత, సరోజన, సమ్మక్క, తదితరులు పాల్గొన్నారు.

# ''తల్లి పిల్లలకు ఆరోగ్య నిలయాలు అంగన్‌వాడీ కేంద్రాలు''



**ప్రజాపక్షం/మద్దూరు/ధూళిమిట్ట :** గర్భినీలకు పౌష్టికాహారం తప్పనిసరి అని, చిన్నారులకు వారి తల్లులకు పోషకాహార లోప నివారణ చర్యల్లో, అంగన్‌వాడీ సెంటర్లు భేష్‌గా పనిచేస్తున్నాయని, ''తల్లి పిల్లలకు ఆరోగ్య నిలయాలు అంగన్‌వాడీ కేంద్రాలు'' అని అంగన్‌వాడి టీచర్లు మౌనిక, సుధ, మంజులలు అన్నారు. శనివారం ధూళిమిట్ట మండలం బెక్కల్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో గ్రోత్ మేళ కార్యక్రమం ఏర్పటు చేసినట్లు, ఇందులో భాగంగా గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు పౌష్టికాహారం, తీసుకోవాల్సిన జాగ్రత్త పట్ల అవగాహన కల్పించారు. పిల్లలకు అన్న ప్రాసన, చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చిన్నారులకు జన్మనిస్తున్న, ఇచ్చిన తల్లుల ఆరోగ్యంపై ఎప్పటికప్పుడూ అవగాహన కల్పిస్తున్నట్లు అంగన్‌వాడి టీచర్లు తెలిపారు. పేద కుటుంబాల అమ్మలకు, చినారులకు సౌష్టిక ఆహారం అందించడానికి కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసినవే ఈ అంగన్‌వాడీ కేంద్రాలని, అమ్మఒడి నుండి అంగన్వాడికి వచ్చే చిన్నారులకు ఆ మాధుర్యాన్ని అందించే దిశగా అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు ప్రత్యేక కృషి చేస్తున్నట్లు, ఈ సందర్భంగా వారిని అభినందిస్తున్నట్లు గ్రామ కార్యదర్శి సిద్దేశ్వర్ ఆది, హెల్త్ సూపర్‌వైజర్ రోక్కిన్, ఎఎన్ఎమ్ శిరీష, ఆవా వర్కర్లు లత,మహేశ్వరి, ఆయాలు, చిన్నారులు, వారి తల్లులు తదితరులు పాల్గోన్నారు.

## రోడ్డు పక్కన ప్రమాదకరంగా పొంచి ఉన్న ట్రాన్స్‌ఫార్మర్

**ప్రజాపక్షం/రేగోడ్:** మండల పరిధిలోని మర్పల్లి పోచారం మధ్యలో శివాలయం రోడ్డు పక్కన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసినప్పటికి ట్రాన్స్‌ఫార్మర్ ఇరువైపులా కంచ ఏర్పాటు చేయక పోవడంతో మూగ జీవులకు అటు వాహనదారులకు రైతులకు ప్రమాదకరంగా మారిందని అన్నారు ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ కంచ ఏర్పాటు రైతు కోరుతున్నారు,

# గోదాములను పరిశీలించిన చైర్మన్



**ప్రజాపక్షం/నెక్కొండః** నెక్కొండ మండల వ్యవసాయ మార్కెట్ పరిధిలోని గూడూరులో నిర్మించిన మార్కెట్ గోదాములను చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి పరిశీలించారు. గోదాములలో రైతులు పండించిన పంటలు నిల్వ చేసుకోవడం కోసం, అలాగే వ్యాపారస్తులు కొనుగోలు చేసిన సరుకులు సైతం నిల్వ చేసుకోవడానికి అనుకూలంగా ఉండాలని, గోదాములకు ఏవైనా మరమ్మత్తులు ఉంటే వెంటనే జరిపించాలని అధికారులతో ఆయన అన్నారు. చైర్మన్ వెంట వైస్ చైర్మన్ ఎడ్ల నరేష్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ కందిక శ్రీనివాస్ సుమలత, సిబ్బంది ఉన్నారు.

# అనుమానాస్పద స్థితిలో ఒకరు మృతి



**ప్రజాపక్షం/నర్సంపేట:** అనుమానస్పద స్థితిలో ఒకరు బావిలో మృతదేహమైన సంఘటన నర్సంపేట పట్టణంలోని ఇందిరమ్మకాలనీలో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నర్సంపేట పట్టణంలోని ఇందిరమ్మ కాలనీచెందిన ఎస్‌కె రహీం (45) ఇంటి వద్ద కిరాణం, బెల్టుషాపు నడిపించుకుంటూ కాలం వెళ్లదీస్తున్నారు. ఇతని భార్య షహేదా, ఒక కొడుకు, ఒక కూతురు ఉన్నారు. ఈనెల 01తేదిన కొడుకు అనారోగ్యంతో ఉండడంతో ఖమ్మంలో ఆస్పత్రిలో అడ్మిట్ గా షహేదా కొడుకుతో అక్కడే ఉంటున్నారు. రహీం ఒక్కడే ఇంట్లో కిరాణం నడుపుకుంటూ ఉంటున్నారు. ఏమైందో ఏమో కాని ఆదివారం ఉదయం శవమై కనిపించడంతో కాలనీ వాసులంతా కంగుతిన్నారు. పోలీసులకు సమాచారం అందించంతో పోలీసులు వచ్చి ఘటన స్థలాన్ని పరిశీలించి బావి నుండి మృతదేహాన్ని బయటకు తీసి పంచనామా నిర్వహించి పోస్టుమార్టంకు తరలించారు. పోలీసులు ఇంట్లోకి వెళ్లి చూడగా వస్తువులన్నిచిందరవందరగా ఉన్నాయని, ఎవరైనా హత్య చేసి బావిలో వేసి ఉంటారా...? లేదా అతనే ప్రమాదవశాత్తు పడిపోయి ఉంటడా అనే విషయాలు పోలీసులు విచారణ తేలాల్సి ఉంది. బాధితుడి కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకోని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఎంఆర్‌పిఎస్ ఆవిర్భావ దినోత్సవం



**ప్రజాపక్షం/మద్దూరు :** ధూళిమిట్ట మండల కేంద్రంలో ఎంఆర్‌పిఎస్ 30 సంవత్సరాల ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఎంఆర్‌పిఎస్ జాతీయ అధ్యక్షులు మంద కృష్ణమాదిగ గారి ఆదేశాల మేరకు ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో ధూళిమిట్ట మండల కేంద్రంలో బాబు జగ్జీవన్‌రావు చౌరస్తాలో ఉమ్మడి మద్దూరు మండల ఎంఆర్‌పిఎస్ నాయకులు సుందరగిరి భాస్కర్ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పిఎస్ నాయకులు సుందరగిరి భాస్కర్ మాట్లాడుతూ... 1994 నుండి ఎస్సీ వర్గీకరణ పోరాటం చేస్తూనే అన్యాయం జరిగిన చోటల్ల పీడించబడిన ప్రతి సామాజిక వర్గానికి ధనిక పేద, కులమత తారతమ్యం లేకుండా అండగ నిలబడి న్యాయం జరిగేవరకు పోరాడి సమస్యల పరిష్కారానికి ఎంఆర్‌పిఎస్ కృషి చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో , ఎంఆర్‌పిఎస్ నాయకులు సాయిలు, మహేష్, బాలయ్య, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల సమ్మేళం

**ప్రజాపక్షం/నిజాంపేట:** నిజాంపేట మండల కేంద్రంలోని రేణుక ఫంక్షన్ హాల్ లో 1995 1996 బ్యాచ్ కి చెందిన విద్యార్థులు ఆదివారం రోజున పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని జరుపుకోవడం జరిగింది. ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. యువతి యువకులు పాటలు పాడుతూ డాన్సులు చేస్తూ ఆనందంగా గడిపారు. మమ్ములను చూసి ఇతర బ్యాచిలు కూడా ఆదర్శంగా తీసుకోవాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టీచర్లు ఆంజనేయులు చారి,బాలయ్య, జనార్దన్ రెడ్డి, మల్లయ్య, సత్యానందం,మహిపాల్,రాజిరెడ్డి, విద్యార్థులు రేణుక, అనిత, ఉదయ, కృష్ణవేణి, శిరీష, అరుణ, రాధ, కవిత, స్పందన, రామంజి, ప్రభాకర్, బాదే రమేష్, డి.భాస్కర్, యాదగిరి, మహేష్, రవీందర్, తిరుపతి, వెంకట్ గౌడ్, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐ కుటుంబానికి న్యాయం చేయాలని జాతీయ రహదారిపై రాస్తారోకో



**ప్రజాపక్షం /నల్లబెల్లి :** భద్రాద్రి కొత్తగూడ జిల్లా అశ్వారావు పేట ఎస్ఐ గా విధులు నిర్వహిస్తు ఉన్నత అధికారుల ఒత్తిడితో ఆత్మహత్య చేసుకున్న శ్రీరాముల శ్రీనివాస్ కుటుంబానికి న్యాయం చేయాలని దళిత ప్రజాసంఘాల ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని నారక్కపేట గ్రామంలో 365 జాతీయ రహదారిపై మృతదేహంతో నిరసన రాస్తారోకో చేపట్టారు . మృతుడు ఎస్ఐ శ్రీరాముల శ్రీనివాస్ వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని నారక్కపేట గ్రామ వాస్తవ్యుడు కాగ మృతునికి భార్య కృష్ణవేణి ,ఇద్దరు పిల్లలు ఉన్నారు . ఆత్మహత్యకు పాల్పడ్డ ఎస్ఐ శ్రీనివాస్ కుటుంబానికి న్యాయం చేయ్యాలని నర్సంపేట మాజీ ఎంఎల్ఎ పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ కార్యకర్తలతో పాటు దళిత ప్రజాసంఘాలు ఆందోళన కార్యక్రమం చేపట్టి రోడ్డుపై మృత దేహంతో బైటయింపు చేపట్టారు . మృతుడు శ్రీనివాస్‌కు నివాళులు అర్పించేందుకు నర్సంపేట ఏసిపి కిరణ్‌కుమార్ పూలమాల వేసేందుకు వెళ్లగా దళిత ప్రజాసంఘాలు నిరాకరించారు . రెండు గంటల పాటు జాతీయ రహదారిపై కొనసాగిన ఆందోళన పెద్ద ఎత్తున వాహానాలు ,బస్సులు ,లారీలు నిలిచి పోవడంతో భద్రాద్రి కొత్తగూడ జిల్లా పాల్వంచ డిఎస్‌పి ఎస్‌కె రహమాన్‌తో పాటు నర్సంపేట ఏసిపిలు కిరణ్‌కుమార్‌లు మాజీ ఎంఎల్ఎ పెద్ది సుదర్శన్‌రెడ్డిని ఆందోళన విరమించాలని కోరిన ఫలితం దక్కలేదు . ప్రభుత్వ ప్రతినిధి వచ్చి బాధిత కుటుంబానికి న్యాయం చేస్తామని హామిని ఇవ్వాలని మాజీ ఎంఎల్ఎ పెద్ది సుదర్శన్‌రెడ్డి కోరారు . పోలీసు ఉన్నత అధికారులు భద్రాద్రి కొత్తగూడ జిల్లా ఎస్‌పి బి. రోహిత్‌రాజ్‌కు సమాచారం అందించడంతో రెండు గంటల్లో వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని నారక్కపేట గ్రామానికి చేరుకోని శ్రీనివాస్ మృతికి సంతాపం వ్యక్తం చేసి ,మృతుని కుటుంబానికి న్యాయం చేయడంతో పాటు బాధ్యులను అరెస్టు చేస్తానని హామి ఇవ్వడంతో ఆందోళన విరమించారు . ఆశ్రుయ ఆందోళన బాధప్త హృదయంతో సాటి ఉద్యోగులు ,బంధు మిత్రుల ,పోలీసు భారీ బందోబస్తు మధ్య ఎస్ఐ శ్రీనివాస్ అంత్యక్రియలు నారక్కపేట గ్రామంలో ఘనంగా జరిగాయి . ఈ కార్యక్రమంలో వరంగల్ ఈస్ట్ జోన్ డిసిపి పి.రవీందర్ ,నర్సంపేట ఏసిపి కిరణ్‌కుమార్ ,సిఐలు బి.రాజగోపాల్ ,చంద్రమోహన్ ,డివిజన్ ఎస్ఐలతో పాటు పోలీస్ బెటాలియన్ భారీ సంఖ్యాలో మోహరించారు . బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోతు సారంగపాణి తో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు లావుడ్యా తిరుపతి ,జాటోతు తిరుపతి ,ఓదెల రవి , గ్రామస్తులు వక్కల చంద్రమౌళి ,మోర్తాల రామారావు ,వైనాల కార్తీక్, పాల్గొన్నారు. మృతుడు శ్రీరాముల శ్రీనివాస్‌కు మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి ,మాలోతు రమేష్ ,వైనాల అశోక్ తదితరులు సంతాపం వ్యక్తం చేశారు .

**ఎస్ఐ శ్రీనివాస్ మరణవార్త విని మేనత్త గుండెపోటుతో మృతి :** భద్రాద్రికొత్తగూడ అశ్వారావుపేట ఎస్ఐ శ్రీరాముల శ్రీనివాస్ పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నం చేసుకోని హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతు మృతి చెందిన మరణావార్త విన్న మేనత్త రాజమ్మ వరంగల్ జిల్లా దుగ్గొండి మండలంలోని నాచినపల్లిలో గుండె పోటుతో మరణించిందతో రెండు కుటుంబాల్లో విషాదా చాయలు అలుముకున్నాయి . విషయం తెలుసుకున్న నర్సంపేట మాజీ ఎంఎల్ఎ పెద్ది సుదర్శన్‌రెడ్డి హుటహుటిన నాచినపల్లి గ్రామానికి చేరుకోని మృత దేహానికి నివాళులు అర్పించారు .

## ఆత్మ గౌరవం, హక్కుల కోసమే ఎమ్మార్పీఎస్ పుట్టింది

**ప్రజాపక్షం/కమలాపూర్:** అణగారిన వర్గాల ఆత్మగౌరవం, హక్కుల కోసమే ఎమ్మార్పీఎస్ పుట్టిందని ఎమ్మార్పీఎస్ హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి అంకిల్ల రాజు మాదిగ అన్నారు. ఎమ్మార్పీఎస్ 30వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కమలాపూర్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. అదే విధంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ పుట్టిన రోజును పురస్కరించుకోని ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు ఎమ్మార్పీఎస్ నాయకులు పండ్లు పంపిణీ చేశారు. అందుకోసం మనమందరం మంద కృష్ణ మాదిగ నాయకత్వం కోసం పోరాటం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇసంపెల్లి రాజ్‌కుమార్ మాదిగ, ఇనుముల చంద్ర మొగిళి మాదిగ, ఇసంపెల్లి అనుదీప్ మాదిగ, ఇసంపెల్లి ప్రభాకర్ మాదిగ, పుల్ల శాంతి కుమార్ మాదిగ, పుల్ల భిక్షపతి మాదిగ, పుల్ల కుమార్ మాదిగ, సాగర్ మాదిగ, ప్రవీణ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

### భీమదేవరపల్లిలో

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరు అంబేద్కర్ చౌరస్తాలో ఎంఆర్‌పిఎస్ 30వ ఆవిర్భావంతో పాటు ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగ పుట్టిన రోజుల వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఎంఆర్‌పిఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇంఛార్జ్ మాట్ల వెంకటస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో జెవిసి చైర్మన్ డ్యాగల సారయ్య, బహుజన నాయకుడు చెప్యాల ప్రభాకర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్‌టి కళశాల ప్రిన్సిపాల్ మొగిలి, ఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకులు రేణికుంట్ల భిక్షపతి మాదిగ, తాళ్లపెల్లి మధుకర్, అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు కండె సుధాకర్, ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షుడు నక్క సునీల్ మాదిగ, పాల్గొన్నారు.

## శివాలయం నిర్మాణానికి నూతన కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** జనగామ పట్టణంలోని దుర్గామాత ఆలయంలో శివాలయం పునః నిర్మాణం కోసం నూతన కమిటి ఎన్నికల జరిగింది. ఆదివారం దుర్గామాత ఆలయంలో జరిగిన సమావేశంలో కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మేడ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా దోర్నాల వెంకటేశ్వర్లు, కోశాధికారిగా గజ్జెల నర్సిరెడ్డిలు ఎన్నికయ్యారు. పూర్తి స్థాయి కమిటీని త్వరలో ప్రకటించనున్నట్లు అధ్యక్షులు మేడ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున లింగయ్య మాట్లాడుతూ దుర్గామాత ఆలయంలో శివాలయం పునః నిర్మాణం జరగాల్సిన అవసరం ఉందన్నారు. దుర్గామాత ఉత్సవాలకు ముందుగానే ఆలయ నిర్మాణం జరగాలన్నారు. ఆలయ నిర్మాణానికి అనేక మంది దాతలు ముందుకు రావాలని కోరారు. జనగామ పట్టణంలో అభివృద్ధి చెందుతున్న ప్రాంతం బతుకమ్మ కుంట అని అక్కడ దుర్గామాత ఆలయ నిర్మాణం జరగగా శివాలయం కూడా పునః నిర్మాణం చేయాలన్నారు. కాగా పలువురు దాతలు తమ సహకారాన్ని ప్రకటించారు. కర్రె శ్రీనివాస్ ఒక లక్ష వెయ్యి నూట పదహారు రూపాయలు ప్రకటించగా దోర్నాల వెంకటేశ్వర్లు 51వేల నూట పదహారు, పిట్టల సత్యం 51వేల రూపాయలు, కొంగరి అశోక్ 51వేలు, కౌన్సిలర్ వాంకుడోతు అనిత 21వేలు, తిప్పారపు విజయ్ 10వేలు, పిట్టల కుమార్ 5వేలు, సిద్దం శివకుమార్ 5వేలు, ఉల్లెంగుల రాము 5వేలు ప్రకటించారు. ఆలయ నిర్మాణం కోసం దాతలు ముందుకు రావాలని నిర్మాణ కమిటి కోరింది. మాజీ కౌన్సిలర్లు గజ్జెల నర్సిరెడ్డి, మేడ శ్రీనివాస్, మచ్చ మాలనర్సయ్య, కౌన్సిలర్ అనిత, శ్రీనివాస్‌తో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకొని వ్యక్తి మృతి



**ప్రజాపక్షం/శివ్వంపేట :** వ్యక్తి ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన శివ్వంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై మహిపాల్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం కొంతాన్‌పల్లి గ్రామానికి చెందిన అరికెల రమేశ్ (40) అనే వ్యక్తి ఈ నెల 6వ తేదీ ఉదయం కూలీ పనికి వెళ్లి ఇంటికి తిరిగివచ్చి సాయంత్రం 7గంటలకు ఇంట్లో నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో కుటుంబీకులు వెతికినా ఆచూకి లభించలేదు. తిరిగి ఆదివారం ఉదయం వెతకగా ఇంటిముందు ఉన్న గుడిసెలో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషయమై మృతుడి భార్య అరికెల పుష్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## అనాధను చేరదీసిన పోలీసులకు సన్మానం



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** వరంగల్ రామన్నపేటలోని డాక్టర్ రాజేంద్రప్రసాద్ భారతి ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో అనాథను చేరదీసి సేవలు అందించిన పోలీసులకు ఆదివారం సన్మానం చేశారు. బ్లూకోల్ట్స్ సిబ్బంది కల్యాణ్ కుమార్, రవి అనాథ విషయం మట్టెవాడ సిఐ గోపికి తెలియచేయగా వెంటనే స్పందించి ఆ మహిళకు మున్సిపల్ కార్మికుల సహకారంతో స్నానం చేయించి నూతన వస్త్రాలు అందచేసి అనారోగ్యంతో బాధపడుతున్న మహిళను 108 సిబ్బంది సాయంతో ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. ఈ విషయం పత్రికల ద్వారా తెలుసుకున్న డాక్టర్ రాజేంద్రప్రసాద్ భారతి ఛారిటబుల్ ట్రస్టు మేనేజింగ్ డైరెక్టర్ రాజేంద్రప్రసాద్ మానవతా దృక్పథంతో మట్టెవాడ సీఐ తుమ్మ గోపి, సందిరానాయక్ సాయంతో కానిస్టేబుల్ కల్యాణ్‌కుమార్‌శర్మ, డీఆర్‌ఎఫ్‌లో పనిచేస్తున్న ఖాలీద్, శ్రీనివాస్, మహేందర్, దయాకర్, రాజులను ట్రస్ట్‌చే ఏసీపీ నందిరాం నాయక్ చేతుల మీదుగా సిబ్బందికి సన్మానం చేయించినట్లు ట్రస్టీ డాక్టర్ రాజేంద్రప్రసాద్ తెలిపారు.

## పగిడిపల్లి సుధాకర్‌కు ఆత్మీయ సన్మానం

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 30వ వార్షికోత్సవ సందర్భంగా ఆదివారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జిల్లాలోని ఓబుల్‌కేశవాపురం గ్రామానికి చెందిన కళాకారులు పగిడిపల్లి సుధాకర్‌ను ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపయ్య మాదిగ, కరెన్సీపై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ జేరిపోతుల పరుశరామ్, సమితి జాతీయ కన్వీనర్ గట్టగల్ల సంజీవలు ఘనంగా సన్మానించడం జరిగింది. కదారి శ్రీను, రాగల్ల నరేష్‌లకు అభినందనలు తెలిపారు.

## కాళేశ్వరంలో పోలీసుల నిఘా తీవ్రతరం



**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం గ్రామంలో పెట్రోలింగ్ నిర్వహించి అనుమానితుల వేలిముద్రలతో నిందుతుల ఆచూకీ గుర్తించేందుకు నిఘా తీవ్రతరం చేసినట్లు ఆదివారం కాళేశ్వరం ఎస్ఐ చక్రపాణి తెలిపారు.కాళేశ్వరం గ్రామంలో ఇటీవల చోటుచేసుకున్న పలు చోరీల సందర్భంగా కాళేశ్వరం ప్రయాణ ప్రాంగణం, దుకాణాల సమీపంలో, దేవస్థానం చుట్టుపక్కల పరిసరాల్లో నిఘా పెంచి నిరంతరం కాలినడకన పెట్రోలింగ్ నిర్వహిస్తూ అనుమానితులను గుర్తించే దిశగా ప్రయత్నిస్తున్నట్లు కాళేశ్వరం ఎస్ఐ చక్రపాణి పేర్కొన్నారు. కాళేశ్వరం గ్రామం నుండి పలుగుల రహదారిపై ఇబ్బడిముబ్బడిగా నిలిపి వేస్తున్న లారీ డ్రైవర్లతో సమావేశమై సామాన్య ప్రజలకు ఇబ్బందులను గురి చేయకుండా రోడ్డుపై లారీలను క్రమబద్ధమైన రీతిలో పార్కింగ్ చేయాలని లారీ డ్రైవర్లకు సూచించారు. గంజాయి తదితర నిషేధిత వస్తువులు రవాణా జరగకుండా కాళేశ్వరం అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద పోలీసులు వాహనాల తనిఖీలు ముమ్మరం చేసి వాహన ధృవపత్రాలు సరిగా లేని అనుమానితులను విచారించి వదిలివేస్తున్నారు. సరిహద్దు ఇరు ప్రాంతాలకు రాకపోకలు కొనసాగిస్తున్న ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని ఎస్ఐ చక్రపాణి హెచ్చరించారు. కాళేశ్వరం ఇసుక క్వారీల వద్ద డ్రైవర్లకు రహదారి భద్రత, సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించి, రహదారిపై లారీల నిలుపుదల క్రమపద్ధతిలో లేకుంటే ట్రాఫిక్ రూల్స్ ప్రకారం కేసులు నమోదు చేస్తామని ఈ సందర్భంగా ఎస్ఐ చక్రపాణి సూచించారు. కాళేశ్వరంలో ఇటీవల చోట చేసుకున్న చోరీల గురించి స్థానికులు ఎలాంటి భయాందోళనలకు గురి కావద్దని త్వరలో కేసులను చేదించి నిందితులను పట్టుకుంటామని కాళేశ్వరం ఎస్ఐ చక్రపాణి స్థానికులకు భరోసా ఇచ్చారు.

## ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అని పోపా రాష్ట్ర అధ్యక్షులు శామంతుల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం శివనగర్‌లోని పద్మశాలి కమ్యూనిటీ హాల్‌లో పద్మశాలి సేవా సంఘం ట్రస్టు కమిటీ ఆధ్వర్యంలో శివనగర్‌కు చెందిన ఉపాధ్యాయుడు బత్తుల సత్యనారాయణ నెక్కొండ మండలంలో విధులు నిర్వహించి పదవీ విరమణ పొందారు. సత్యనారాయణ శేష జీవితం సంపూర్ణ ఆయురారోగ్యాలతో జీవించాలని శామంతుల శ్రీనివాస్ అన్నారు. ఆయన పదవీ విరమణ పురస్కరించుకొని పద్మశాలి సేవా సంఘం ట్రస్టు కమిటీలో బుధారపు భాస్కర అధ్యక్షతన ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పద్మశాలి జిల్లా కమిటీ అధ్యక్షులు ఆడెపు రవీందర్, కోఆర్డినేటర్ వద్నాల రవీందర్, అధ్యక్షులు గోరంటల రాజులు హాజరై శివనగర్ పద్మశాలి సేవా సంఘం ట్రస్టు కమిటీ కార్యవర్గంతో కలిసి సత్యనారాయణ సంధ్యారాణి దంపతులకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కమిటీ 34 డివిజన్ అధ్యక్షుడు కోడం ప్రతాప్, 35వ డివిజన్ అధ్యక్షుడు గడ్డం రవి, సామాజికవేత్త మెరుగు పాల్గొన్నారు.

## మాజీ ఎంపిపి సమ్మయ్యకు సన్మానం

**ప్రజాపక్షం/కాటారం:** మండలకేంద్రంలో ఆదివారం మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్యను డాక్టర్ రమేష్ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు ప్రసాదాన్ని అందించారు.ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ మాట్లాడుతూ ఎంపిపి పదవీ కాలంలో సమ్మయ్య మండలానికి ఎంతో సేవ చేశారని అన్నారు.ఎంపిపి పదవినిచ్చి నన్ను ఎంతగానో ఆదరించారని మండల ప్రజల ఆశయాలకు అనుగుణంగా రాబోయో రోజుల్లో అందరి సహకారంతో మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు